ఆస్పత్రిలో సమస్యలు తీరేనా?

- బాల్కొండ క్లస్టర్ దవాఖానాలో జనరేటర్ కరువు
- వేధిస్తున్న వైద్యుల కొరత
- ఇబ్బందులు పడుతున్న రోగులు



బాల్కొండ: మండల కేంద్రంలోని క్లస్టర్ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలతో రోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఆస్పత్రికి సుమారు 300పైగా ఓపీ వస్తుంది. అంతేకాకుండ ఆస్పత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందే వారి సంఖ్య కూడ ఎక్కువగానే ఉంది. ఇంత రద్దీగల ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై అధికారుల తీరుపై ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరే వైద్యులు

బాల్కొండ క్లస్టర్ ఆస్పత్రి ఉంది వైద్యా విధాన పరిషత్ పరిధిలోకి వచ్చినా కూడ వైద్యుల కొరత తీరడం లేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులు మాత్రమే ఉన్నారు. అందులో ఒకరు భీంగల్ నుంచి డిప్యూటేషన్ ఉన్నారు. ఒకరు మెడికల్ ఆఫీసర్, మరొకరు గైనకాలజిస్టు ఉన్నారు. గైనకాలజిస్టు డిప్యూటేషన్‌పై వచ్చి వెళ్తారు. మరొకరు ఆయుర్వేద విభాగం వైద్యుడు ఉన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల దృష్ట్యా మరో ఇద్దరు అసిస్టెంట్ డిప్యూటీ సివిల్ సర్జన్‌లు ఉండాలి. అంతే కాకుండ మత్తు డాక్టర్, పిల్లల వైద్యుడు ఉండాలి. కానీ వీరేవరు లేకపోవడంతో వైద్య సేవలు అంతంతే అందుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఆస్పత్రిలో పూర్తి స్థాయి వైద్యులను నియమించాలని, జనరేటర్ సౌకర్యంతోపాటు, కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు, ఆస్పత్రి సిబ్బంది కోరుతున్నారు.

కరెంట్ పోతే అంతే..

క్లస్టర్ ఆస్పత్రిలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రసూతి ఆపరేషన్లు చేస్తున్నారు. కానీ జనరేటర్ సౌకర్యం మాత్రం లేదు. దీంతో ఆపరేషన్ థియేటర్‌లో ఆపరేషన్ చేస్తుండగ పలుమార్లు కరెంట్ అంతరాయం ఏర్పడుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ సరఫరా నిలిచిపోవడంతోపాటు కోతులు బెడద ఎక్కువగా ఉండటం వలన తరుచు తీగలను పీకేస్తున్నాయి. దీంతో కూడ విద్యుత్ సరఫరా తరచూ అంతరాయం ఏర్పడుతుంది. మార్పు ప్రక్రియలో భాగంగా ఆస్పత్రిలో సాధారణ కాన్పులతో పాటు ఆపరేషన్లు కూడ చేసి డెలివరీలు చేస్తున్నారు. ఆస్పత్రిలో అత్యవసరం కోసం జనరేటర్ కావాలని వైద్యులు కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులకు విన్నవించాం..

ఆస్పత్రిలో జనరేటర్ సౌకర్యంతో పాటు ఇతర సౌకర్యాల కోసం, వైద్యుల కోసం ఉన్నతాధికారులకు విన్నవించాం. రోజుకు 300కు తగ్గకుండ ఓపీ వస్తున్నారు. వారికి తగ్గ సౌకర్యాలు, వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నాం. సదుపాయాల ఏర్పాటుపై వీడీసీ వారికి సైతం సూచించాం.

– డాక్టర్ రక్షిత, వైద్యాధికారిణి, బాల్కొండ

ఐకేపీలో పర్యవేక్షణ కరువు

- మెండోరా ఐకేపీలో మహిళ సంఘాల డబ్బులు స్వాహా
- అధికారులు సమీక్షలు, తనిఖీలు చేపట్టకపోవడమే కారణమంటున్న పలువురు



మెండోరా ఐకేపీ కార్యాలయం

బాల్కొండ: మెండోరా మండల పరిధిలోని మహిళా సమాఖ్యలో సంఘాల డబ్బులు స్వాహా చేయడానికి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ప్రధాన కారణంగా పలువురు పేర్కొంటున్నారు. అలాగే ఇతర కారణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని వెల్కటూర్‌లో ఓ వీవోఏ రెండు సంవత్సరాల క్రితం సుమారు రూ. 30లక్షల వరకు స్వాహా చేసింది. ప్రస్తుతం మెండోరాలో రూ.26లక్షల వరకు స్వాహా చేసినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ఇంకా బయటకు రాకుండ లోలోపల రాజీ కుదిర్చిన స్వాహా కథలు ఎన్నో ఉన్నాయని సమాచారం. ఇలాంటి ఘటనలు జరగడానికి కారణం అధికారులు పర్యవేక్షణ లేకపోవడమేనని తెలుస్తోంది. అధికారులు సరైన పర్యవేక్షణ చేసి ప్రతినెల రుణాలు రికవరీ అవుతున్నాయా లేదా అని సమీక్ష నిర్వహిస్తే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదంటున్నారు. ఇక్కడ మహిళా సమాఖ్యలో మొత్తం 19వీవోలు ఉన్నారు. సుమారుగా 541 మహిళా సంఘాలు ఉన్నాయి. ముగ్గురు క్లస్టర్ కోఆర్డినేటర్‌లు ఉండాల్సిన చోట కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు. వెల్కటూర్ ఘటన వెలుగులోకి రావడంతో ఒక సీసీని సస్పెండ్ చేశారు. దీంతో ఇద్దరు అయ్యారు. ఇద్దరిలో ఒక సీసీ తమ పరిధిలోని వీవోలతో సమస్య రావంతో బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ఒక్క సీసీతోనే నెట్టుకువస్తున్నారు. ఏపీఎం కూడ గత రెండు సంవత్సరాలు ఖాళీగానే ఉంది. దీంతో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళ సంఘాల డబ్బులు స్వాహా కాకుండ చర్యలు తీసుకోవాలని, సరైన పర్యవేక్షణ చేపట్టాలని సభ్యులు కోరుతున్నారు.

సీసీలు పర్యవేక్షణ చేయాలి

మెండోరా మండల సమాఖ్యలో జరుగుతున్న పరిణామాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అంతే కాకుండ సీసీలను నియమించాలని కోరాం. త్వరలోనే ఇద్దరు సీసీలను నియమించే అవకాశం ఉంది. సీసీలు తప్పకుండ పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. – గంగాధర్, ఇన్‌చార్జి ఏపీఎం, మెండోరా

సోయా రైతుల నిరసన



హెగ్డోలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న సోయా రైతులు

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో ఆదివారం సోయా రైతులు కాంటాను రోడ్డుపై పెట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. మార్క్‌ఫెడ్, పోతంగల్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు వారాల క్రితం హెగ్డోలిలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేసి సారంగపూర్‌కు తరలించారు. ఇప్పుడు సోయా బాగా లేదని సాకులు చెప్పి సగానికి పైగా వాపస్ పంపించారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వాపస్ వచ్చిన సోయా బ్యాగులను తీసుకెళ్లాలని సొసైటి సిబ్బంది చెబుతున్నారని, నష్టం ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో వాపస్ వచ్చిన సోయాను తీసుకోమని స్పష్టం చేశారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

కుల గణనలో చేర్చాలని వినతి



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: మున్నూరుకాపు సామాజిక వర్గంలో ఉండి పేరు చివరన రావు, పటేల్, రెడ్డి కలిసిన వారిని మున్నూరుకాపు కుల గణనలో చేర్చాలని గంగస్థాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మారుపెద్ద రమేష్ పటేల్ కోరారు. ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రమేష్ పటేల్ మాట్లాడుతూ.. మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన అనేక మంది తమ పేర్లకు చివరన రావు, పటేల్, రెడ్డి అని ఉందని తెలిపారు. సాంప్రదాయంగా మున్నూరుకాపు వర్గంలో ఉన్నప్పటికీ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన కులగణనలో రాజకీయ దురుద్దేశంతో వీరిని మున్నూరుకాపులుగా పరిగణించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వారందరినీ మున్నూరుకాపు కులగణనలో చేర్చాలని కోరారు. సంఘ ప్రతినిధులు న్యాలం రాజు, బంటు రాము, ఆకుల శ్రీనివాస్, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, నాయిని అంజయ్య పటేల్, వెంకటేశ్వర్లు పటేల్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ



బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఎడపల్లి(బోధన్): మండలంలోని పోచారం, ఠాణా కాలన్ గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయాలకు తీసుకువెళ్లి గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ఈసందర్భంగా అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల సామగ్రి చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

బోధన్‌రూరల్: బోధన్ డివిజన్ పరిధిలోని గ్రామాలు, పట్టణశివారులో దొంగలు తరచూ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని సామగ్రిని చోరీ చేస్తుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని బోధన్ ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని ఆయిల్, కాపర్ వైర్లను, ఇతర సామగ్రి చోరీ చేయడంతో విద్యుత్ శాఖకు అధిక ఆర్థిక నష్టం వాటిల్లుతుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమవడంతో రైతులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. చోరీలను అరికట్టేందుకు రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. రైతులు తమ పొలాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు ప్రత్యేక శ్రద్ధతో తమ పొలాల్లో నిఘా ఉంచి ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలను అరికట్టేందుకు సహకరించాలని ఆయన కోరారు.

ఇందూరు జిల్లా క్రీడాకారులకు పుట్టినిల్లు



ఆకాంక్షను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: ఇందూరు జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లు అని, క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించడంలో తనవంతు కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ ఉషూ టోర్నమెంట్ సబ్ జూనియర్, జూనియర్ కేటగిరీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆకాంక్ష యాదవ్, ఫారియా ఖాన్, సాయి దీక్షిత్ వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఈసందర్భంగా ఆదివారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన క్రీడాకారులను అభినందించారు. కోచ్ అబ్దుల్ ఒమర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడలకు అడ్డా అని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన యెండల సౌందర్య, నిఖత్ జరీనా, ఆనంద్ లాంటి వాళ్లు ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిందని గుర్తుచేశారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలతో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు.

కులాస్‌పూర్‌లో వైద్యశిబిరం

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలో ఆదివారం శ్రీ సిగ్మా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300ల మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి చైర్మన్ గడీల రాములు, వీడీసీ చైర్మన్ నారాయణరెడ్డి, గ్రామస్తులు సాయిలు, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి



ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలోని క్షత్రియ సమాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డు ఐజీపీ విశ్వనాథ్ రవీందర్ అన్నారు. రాష్ట్రంలో క్షత్రియ కులస్తులలో పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి 'మిషన్ ఉథాన్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన క్షత్రియ సమాజ్ ఎన్నికల్లో ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను ఆర్మూర్ ప్రాంత క్షత్రియ సమాజ్ నాయకులు కలిసి సన్మానించారు. రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్షత్రియ సమాజ్‌ల వివరాలను సేకరిస్తున్నామన్నారు. అఖిల భారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ బాలకిషన్ మాట్లాడుతూ.. సమాజ్ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ్ ప్రతినిధులు కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, నాగూరావు నామాజీ, టంక్ విష్ణు, దినేష్, రెడ్డి ప్రకాష్, బారాడ్ గంగామోహన్, సంజయ్, బారాడ్ కిషోర్, కర్తన్ దినేష్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సిరికొండ: మండలంలోని తాటిపల్లి, చీమన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు వచ్చాయని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకుంట రామస్వామి, రాజేందర్, నాగాపురం సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోదీ పాలన



ఆర్మూర్‌టౌన్: అవినీతికి తావులేకుండ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలన సాగుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి కలిగోట గంగాధర్ అన్నారు. పట్టణంలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలు సైనికులుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. మోదీ పాలనతో ప్రపంచంలోనే భారతదేశానికి ప్రముఖ స్థానం లభించింది అన్నారు. అనంతరం పలు వార్డులలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. నాయకులు ద్యాగ ఉదయ్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి



ఆర్మూర్‌టౌన్: త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ టీచర్లకు ఓటు హక్కు కల్పించాలని సెకంటరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వెంకటరమణ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆర్మూర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్జీటీల ప్రాథమిక పాఠశాలల సమస్యల సాధన కోసం మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలోనే ఓటు హక్కు సాధించుకుంటామన్నారు. నవంబర్ 3న జరిగే ఎస్జీటీయూ జిల్లాస్థాయి కార్యావర్గ సమావేశానికి అన్ని మండలాల ఎస్జీటీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నాయకులు గంగాప్రసాద్, మోహన్, మధు, ప్రవీణ్, శ్రీనివాస్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు పాదయాత్ర



రుద్రూర్: మండల కేంద్రం నుంచి ఐదుగురు, పోతంగల్ మండల కేంద్రం నుంచి ఇద్దరు అయ్యప్ప మాలధారణ స్వాములు ఆదివారం కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. వీరితో పాటు గ్రామస్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ గ్రామ పొలిమేర వరకు వచ్చి సాగనంపారు. ఈసందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. శబరిమల పుణ్యక్షేత్రానికి సుమారు 1400 కిలోమీటర్ల పాదయాత్ర 41రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతిరోజు 30నుంచి 40కిలోమీటర్ల వరకు నడుస్తామన్నారు. బాన్సువాడ గురు వినయ్ స్వామి (గురుస్వామి) ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుందని వివరించారు. స్వాములు ప్రసూన్ కుమార్ రెడ్డి, రాజు, గాండ్ల సుబాష్, జువ్వల శ్రావణ్, భూపతి తదితరులు ఉన్నారు.

నకిలీ నోట్ల వదంతులు..!



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ గ్రామ శివారులో నకిలీ నోట్లు అంటూ పుకార్లు వినిపించాయి. గ్రామ శివారులోని 63వ నంబరు జాతీయ రహదారి పక్కన ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు పిల్లలు ఆడుకునేరూ.100, 500 నోట్లు పారేశారు. ఆ నోట్లను కొందరు ఏరుకోగా, వాటిని నకిలీనోట్లుగా భావించి, పలువురు రోడ్డుపక్కన నకిలీ నోట్లు పారవేసినట్లు ప్రచారం జరిగింది. ఆ నోట్లపై చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని రాసి ఉన్నప్పటికీ నకిలీనోట్లుగా ప్రచారం చేయడం గమనార్హం. వీటిపై వేల్పూర్ పోలీసులు ఆరా తీసి చిన్నపిల్లలు ఆడుకునే నోట్లుగా గుర్తించారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత



సిరికొండ: మండలంలో పలువురు పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు రికవరీ చేసి, బాధితులకు ఆదివారం అందజేశారు. మండలంలోని రావుట్ల గ్రామానికి చెందిన బాజన్నగారి అశోక్, తాళ్లరామడుగు ఒడ్డెర కాలనీకి చెందిన రమేష్, గడ్కోల్ గ్రామానికి చెందిన శరత్‌బాబు తమ ఫోన్లను గతంలో పోగొట్టుకున్నారు. వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు విచారణ చేపట్టారు. ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అందజేశారు. ఎస్సై ఎల్ రామ్, కానిస్టేబుల్ రాకేష్ ఉన్నారు.

సంక్షిప్తం

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఆర్మూర్: పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్ లైన్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం విప్లవోద్యమ నాయకుడు డీవీకే విగ్రహావిష్కరణ కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం మాట్లాడుతూ.. నవంబర్ 9న ఆర్మూర్ పట్టణంలో డీవీకే విగ్రహవిష్కరణ నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు ముత్తన్న, సురేష్, రాజన్న, శేఖర్, ఠాకూర్, శ్రీనివాస్, నిఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

జర్నలిస్టు కాలనీలో శ్రమదానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం స్వచ్ఛ కాలనీ, సమైఖ్యకాలనీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీవాసులు శ్రమదానంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. కాలనీ అభివృద్ధి కమిటి ప్రతినిధులు సుంకె శ్రీనివాస్, భూమన్న, గడ్డం శంకర్, ఎల్‌టీ కుమార్, ఎర్ర భూమయ్య, కొంతం రాజు, రాజ్‌కుమార్, గణేష్, రవి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి: జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ప్రయివేటు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ ఆల్ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఆల్ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 8500662726 నంబరును సంప్రదించాలని తెలిపారు.

గోశాల నిర్మాణానికి విరాళం

వేల్పూర్: మండలంలోని లక్కోర గ్రామంలోగల రామాలయం వద్ద గోశాల నిర్మాణానికి ఆదివారం గ్రామానికి చెందిన మాదాస్తు గంగాధర్ రూ.పదివేల విరాళం అందజేశారు. గోశాలతో పాటు అన్న ప్రసాదట్రస్టుకు విరాళం అందజేశారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – నరుడు బ్రతుకు నటన-12.45,6.50 పొట్టెన్(తెలుగు)-3.40,9.45
- స్క్రీన్-2 – వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (తెలుగు-3డీ)-11.15,1.50,4.25, 7.00,9.35
- స్క్రీన్-3 – జనక అయితే గనక(తెలుగు)-1.00 లగ్గం(తెలుగు)-4.00,10.20 వేట్టయన్(తెలుగు)-6.50
- స్క్రీన్-4 – దేవర(పార్ట్-1)--11.35 6.25 విశ్వం(తెలుగు)-3.10 జనక అయితే గనక(తెలుగు)-10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
- స్క్రీన్-2 వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
- స్క్రీన్-3 వేట్టయన్ - 1.35 పొట్టెన్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
- స్క్రీన్-2 నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం (తెలుగు)-10.35
- స్క్రీన్-3 జనక అయితే గనక (తెలుగు)- 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
- స్క్రీన్-4 ఎంత పనిచేస్తావ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40

లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టెన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,572		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800